ప్రజాశక్తి
గురువారం 4 డిసెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి - ఉలవపాడు

మండలంలోని భీమవరంలో జిల్లా పరిశీలకులు, డైట్ సీనియర్ లెక్చరర్ విజయకృష్ణ బుధవారం అకాడమిక్ మానిటరింగ్‌లో భాగంగా భీమవరం మెయిన్స్, ఎఎపి పాఠశాలలను సందర్శించారు. ఆయన విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మండల విద్యాధికారి రమణయ్య , సి ఆర్ పి అమూల్య ఉన్నారు.

పాఠశాలలో తనిఖీ చేస్తున్న దృశ్యం

పెంచలయ్య కుటుంబానికి భరోసా..!

గంజాయి గుండాల చేతిలో హత్యకు గురైన ప్రజా గాయకులు, సిపిఎం నాయకులు కె.పెంచలయ్య కుటుంబానికి అన్ని ఆదుకోడానికి అందరూ ముందు కొస్తున్నారు..జనం కోసం...ప్రజా కళాకారునిగా గళమెత్తిన పెంచలయ్య లేకపోయినా ఆయన కుటుంబానికి తామున్నామంటూ చేయూత అందిస్తున్నారు..సిపిఎం ఒక ప్రజా ఉద్యమంగా గంజాయిపై పోరాటాన్ని ముందుకు తీసుకెళతోంది... మంగళవారం జరిగిన జిల్లా బంద్ విజయవంతమైంది..ప్రజాగ్రహం పెల్లుబికింది. అన్ని రాజకీయపార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి భారీ మద్దతు వస్తుంది..భార్య, ఇద్దరు పిల్లలు, అనాథులుగా మారారు. వీరికి అన్ని చేతులు సాయం అందిస్తున్నాయి.. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు బుధవారం సాయంత్రం పెంచలయ్య భార్య, పిల్లలతో కలిసి కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలిశారు. భార్యకు ఉద్యోగం, రూ.50 లక్షల ఆర్థికసాయం..రెండెకరాల పొలం ఇవ్వాలని కోరారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిచారు. పిల్లల చదువు బాధ్యత తీసుకున్నారు. అనేక మంది కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పిస్తున్నారు....

- కలెక్టర్‌ను కలిసిన సిపిఎం బృందం
- ఉద్యోగం, ఆర్థిక సాయంపై హామీ
- ప్రభుత్వం ఆదుకోవాలి- విఎస్ఆర్
- కోటంరెడ్డి రూ.10 లక్షల సాయం

పెంచలయ్య భార్య, పిల్లలతో కలిసి కలెక్టర్ హిమాన్షుశుక్లాకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కె.పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లాకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. కలెక్టరేట్‌లో పెంచలయ్య భార్య దుర్గా, కుమారులు దేవ్, నిఖిల్‌తో కలిసి ఆయనను కలిశారు.గంజాయి గుండాల పెంచలయ్యను హత్య చేసి, ఆ కుటుంబానికి అన్యాయం చేశారని, ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలన్నారు. సిపిఎం పార్టీలోనూ, ప్రజా ఉద్యమంలోనూ చురుగ్గాపాల్గొని జనం కోసం మృతిచెందారని తెలిపారు. సంఘటన గురించి తెలుసుకున్నానని ఇలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు.ప్రజల కోసం, సమాజం కోసం పనిచేసి ప్రాణత్యాగం చేసిన పెంచలయ్య కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, రెండు ఎకరాల పొలం, పిల్లల చదువుకోడానికి అవకాశం కల్పించాలని శ్రీనివాసరావు కోరారు. ఇందుకు స్పం దించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా తప్పకుండా ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని, సిపిఎం కార్యాలయంలో మాట్లాడి ఏర్పాటు చేస్తామన్నారు. భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అందుకు ఏర్పాట్లు చేయాలని డిఆర్‌ఒను ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఉద్యోగం కల్పించాలన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలుంటాయని, కేసు విషయంలో పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి అలాంటి వారికి కఠినంగా శిక్షపడేలా చూస్తామన్నారు. నెల్లూరు జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసి వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, నాయకురాలు షాహీనా బేగం ఉన్నారు.

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

"కోటంరెడ్డి "రూ.10 లక్షల ఆర్థిక సాయం

సిపిఎం నాయకులు కె.పెంచలయ్య కుటుంబానికి నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లతో కలిసి ఆర్‌డిటి కాలనీకి వెళ్లిన ఆయన భార్య దుర్గా, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెంచలయ్య పేదల కోసం పనిచేశారని, సిపిఎం నాయకుడిగా ఈ ప్రాంతంలో మంచిపేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని, అందుకే తన వంతు ఆర్థిక సాయం అందజేశానన్నారు. తొమ్మిది, ఐదో తరగతి చదువుతున్న పిల్లలకు 10 వ తరగతి వరకు మైథిలీ స్కూల్ యాజమాన్యం చదువు చెప్పడానికి ముందుకు వచ్చిందని అభినందించారు. అక్కడ నుంచి ఏం చదువుకోవాలన్నా, ఒకరిని ఐఎఎస్, ఒకరిని ఐపిఎస్ చదివించే బాధ్యత తన కుమార్తెలు ఇద్దరు తీసుకున్నారన్నారు. ఆ పిల్లల చదువులు, పుస్తకాలు, దుస్తులు, అంతా తామే చూసుకుంటానని హామీ ఇచ్చారు. పెంచలయ్య ఏ ఆశయం కోసం పనిచేశారో దీనిని పూర్తి చేయడానికి సిపిఎంతో కలిసి తాను పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నెల్లూరు ప్రాంతంలో ఎక్కడా గంజాయి, మాదకద్రవ్యాలు ఉండకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్. శ్రీనివాసులు, టిడిపి నాయకులు అరవ శ్రీనివాసులు , మధన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పెంచలయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న ప్రజాశక్తి ఎడిటర్ బి. తులసీదాస్ , శర్మ తదితరులు

'ప్రజాశక్తి' పరామర్శ.

గంజాయి గుండాల చేతిలో హత్యకు గురైన కె.పెంచలయ్య కుటుంబాన్ని ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్, న్యూస్ ఎడిటర్ రాజగోపాల్‌శర్మ, బుధవారం పరామర్శించారు. అర్‌డిటి కాలనీకి వెళ్లి ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. భార్య దుర్గా, పిల్లలు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లతో మాట్లాడారు. మంచి ఆశయం కోసం పెంచలయ్య చనిపోయారని, ఆయన లేకపోయినా ఆయన ఆశయం కోసం పనిచేయాలని, సిపిఎం తోపాటు, ప్రజాశక్తి మీకు అండగా ఉంటుందని చెప్పారు. ధైర్యంగా ఉండాలని, పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలన్నారు. వారి వెంట ప్రజాశక్తి బాధ్యులు మాదాల వెంకటేశ్వర్లు, మేనేజర్ కె. కోటేశ్వరరావు, డెస్క్ ఇన్ ఛార్జ్ యువి, రమణయ్య, స్టాఫ్ రిపోర్టర్ పి. బాలకృష్ణ, సబ్ ఎడిటరు ఆర్.మాధవ్, పి. వెంకటేశ్వర్లు, రిపోర్టర్ భువనేశ్వర్, సిబ్బంది కె.బాబు, తదిరులు ఉన్నారు.

'దిత్వా' బీభత్సం..!

దిత్వా తుపాన్ కారణంగా మంగళ వారం రాత్రి కురిసిన వర్షానికి జిల్లాలోని 13 మండలాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి.ఉరుములు, మెరు పులతో జనం బెంబెలెత్తి పోయారు.. మంగళవారం రాత్రి 11 గంటలకు ప్రారంభమైన వర్షం బుధవారం తెల్లవారుజామున 5 గంటల వరకు కొన్ని మండలాల్లో ఎడతెరపి లేకుండా కురిసింది. నెల్లూరు నగరంలోని మాగుంట లేవుట్ , ఆత్మకూరు అండర్ బ్రిడ్జిలు పూర్తిగా మునిగిపోయాయి. అయ్యప్పగుడి, మినీబైపాస్, వెంకటాచలం తదితర ప్రాంతాల్లో రోడ్లమీదకు నీరు చేరింది.నగరంలోని అనేక కాలనీలు, రోడ్లపై నీరు నిలిచిపోయింది. బుధవారం ఉదయం అధికారులు, ప్రజా ప్రతినిధులు సహాయక చర్యలు చేపట్టారు. నీరు వెళ్లడానికి ఏర్పాట్లు చేశారు... సర్వేపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వర్షం ఇబ్బందులకు గురిచేసింది. ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి కాకాణి గొవర్ధన్‌రెడ్డి పలు ప్రాంతాల్లో పర్యటించి భోజన ఏర్పాట్లు చేశారు.

- ◆నెల్లూరులో జలమయం
- ◆రోడ్డుపై వర్షపు నీరు
- ◆సర్వేపల్లిలో అత్యధిక వర్షం
- ◆13 మండలాల్లో ఐదు గంటల వర్షం

గొలగమూడిలో పర్యటిస్తున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

దిత్వా తుపాన్ కారణంగా మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు నెల్లూరు నగరం వర్షపు నీరుతో ఇబ్బందులు పడింది. మాగుంట లేవుట్‌లోని అండర్ బ్రిడ్జి పూర్తిగా మునిగిపోయింది. మంగళవారం రాత్రి 12 గంట నుంచి బుధవారం ఉదయం 11 గంటల వరకు రోడ్డు మూయించారు. ఆ మార్గం మూసేశారు. అయ్యప్పగుడి వద్ద రోడ్డుపై వర్షపు నీరు భారీగా చేరింది. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇతాకా స్కూల్ వద్ద రెండు చోట్ల రోడ్డుపై వర్షపు నీరు చేరింది. భక్తవత్సల నగర్, మాలకొండారెడ్డి నగర్, డ్రైవర్స్ కాలనీ, మన్సూర్ నగర్, గాంధీబొమ్మ, సంతపేట, ట్రంకురోడ్డు, అంతా జలమయమైపోయింది. నగరంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పలు ప్రాంతాల్లో పర్యటాంచారు. సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నియోజకర్గంలో పర్యటించారు. వెంకటాచలం ఆర్‌టిసి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, వెంకటాచలం , గొలగమూడి కాలనీనగరం, ఎస్‌టి కాలనీలో పర్యటించిన ఆయన భోజనం ఇతర ఏర్పాట్లు చేయించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని వరద ప్రాంతాల్లో మాజీ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పర్యటించారు. విజయవాడ–చెన్నయ్ జాతీయ రహదారి పై వెంకటాచలం వద్ద నీరు చేరింది. ఆ ప్రాంతంలోని కాలనీల్లో ఆయన పర్యటించి భోజనం, మంచినీరు, తదితర ఏర్పాట్లు చేయించారు.

మాగుంట లేవుట్ అండర్ బ్రిడ్జి మూసివేసిన దృశ్యం

13 మండలాల్లో భారీ వర్షం..!

మంగళవారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు 13 మండలాల్లో భారీ వర్షం కురిసింది. వెంకటాచలంలో అత్యధికంగా 214 మిమి, మనుబోలులో 154 మిమి, ముత్తుకూరులో 132, తోటపల్లిగూడూరులో 108, నెల్లూరు రూరల్‌లో 102, తోపాటు సైదాపురం, కోవూరు, నెల్లూరు నగరం, పొదలకూరు, ఇందుకూరుపేట, విడవలూరు, కొడవలూరు, అల్లూరు , బొగోలు తదితరప్రాంతాల్లో ఓమోస్తరు వర్షాలు కురిశాయి. సర్వేపల్లి నియోజకవర్గంలోనే అత్యధిక వర్షం నమోదైంది.

వెంకటాచలంలో పర్యటిస్తున్న మాజీ మంత్రి కాకాణి

ఇతకా స్కూల్ వద్ద రోడ్డుపై వర్షపు నీరు

నిందితుడు అరెస్టు

11 బైక్‌లు, ఆటో స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు : బైక్‌లు, ఆటో చోరీ చేసి తప్పించుకుని తిరుగుతున్న ఓ ఘరానా దొంగను చిన్నబజారు పోలీసులు అరెస్టు చేశారు.బుధవారం స్టేషన్‌లో సిఐ చిట్టెం కోటేశ్వరరావు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి నిందితుడు వివరాలు వెల్లడించారు. అక్టోబరు 22 వ తేదిన వెంకటరమణ హోటల్ దగ్గర ఎపి 39 డబ్ల్యూఎఫ్ 0914 నెంబరు కలిగిన ఆటోను నిలిపి టిఫిన్ చేసి తిరిగి వచ్చే సమయానికి కనిపించలేదని,చుట్టుప్రక్కల వెతికినా కనిపించకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఆ ఆటో యజమాని మీర్జా జుల్ఫీకర్ ఆలీ (40) ఫిర్యాదు చేశారన్నారు.ఇటీవల బైక్‌లు, ఆటోలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడుతున్నట్లు కేసులు నమోదవుతుండటంతోవాటిని నియంత్రించేందుకు ఎస్‌పి అజిత వేజెండ్ల పటిష్టమైన చర్యలు తీసుకున్నారన్నారు. అందులో భాగంగా ఆటోచోరీ అయిన సమాచారం ఎస్‌పి దృష్టికి తీసుకెళ్లడంతో నగర ఎస్‌డిపిఒ ఎం. గిరిధర్‌రావు సూచనల మేరకు దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. రూరల్ మండల పరిధిలోని యలమవారిదిన్నె ప్రాంతానికి చెందిన పి.కళ్యాణ్‌కుమార్ (35) దొంగలించిన ఆటోతో పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో అదుపులోకి తీసుకున్నామన్నారు. విచారించగా దొంగతనం చేసిన మరో 11 మోటారు సైకిళ్లను పలు ప్రదేశాలల్లో దాచి ఉంచినట్లు గుర్తించామన్నారు.ఈ మేరకు వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు రూ.5.20లక్షలు ఉంటుందన్నారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసు కొనేందుకు ప్రతిభను కనపరిచిన ఎస్ఐ ఎస్‌కె అబ్దుల్ రాజక్, క్రైం పార్టీ హెడ్డ్ కానిస్టేబుల్ జె.సురేష్‌బాబు అభినందించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న బైక్‌లు

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడు నూతన ఎస్ఐగా జి.సుబ్బారావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న అంకమ్మ బదిలీపై వెళ్లగా ఆస్థానంలో సుబ్బారావు ఇక్కడికి వచ్చారు. మండలంలో పేకాట, అక్రమ మద్యం, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకట్టడికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి -గుడ్లూరు దిత్వా తుపాన్ ప్రభావంతో గుడ్లూరు ప్రధాన రహదారిలో వర్షపు ఎక్కడిక్కడే నిలిచిపోయింది. దీంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. సైడ్ కాలువలు పూడి పోవడంతో వర్షపు నీరు రహదారుల మీద నిలిచిపోయింది. వర్షాల కారణంగా పనులు లేక కూలీలు గత నాలుగు రోజుల నుంచి ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పేద కుటుంబాలకు నిత్యావసరాలు అందజేయాలని స్థానిక సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

టీ బంకు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పామూరు రోడ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన చాయ్ బంక్ ను బుధవారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.తొలుత నిర్వాహకులు ఎంఎల్ఎకు స్వాగతం పలికారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

జంగిల్ క్లియరెన్స్ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్ పరిధిలోని బుజబుజ నెల్లూరు ప్రాంత శ్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ చేయాలని స్థానిక సిపిఎం శాఖ డిమాండ్ చేసింది. బుధవారం ఆ శాఖ డిమాండ్ చేసింది. తమ ప్రాంతంలోని శ్మశానం చుట్టూ కంప చెట్లతో నిండిపోయి శ్మశానంలోకి అడుగు పెట్టలేని పరిస్థితి ఉందని ఆ శాఖ కార్యదర్శి కె కృష్ణమూర్తి తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి జంగిల్ క్లియరెన్స్ చేయాలని ఆ డివిజన్ నాయకులు సోమవరపు వెంకయ్య. డి వెంకటేశ్వర్లు. హరిబాబు. టి శ్రీనివాసులు. ఎస్.కె రఫీ. తిరుపాలు డిమాండ్ చేశారు.

కందుకూరులో భారీ ర్యాలీ

నియోజకవర్గాన్ని 'ప్రకాశం'లో కలపడంపై హర్షం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకి అభినందనలు తెలుపుతున్నారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, వ్యాపారులు, మహిళలు, విద్యావంతులు, సామాజికవేత్తలు, డాక్టర్లు, లాయర్లు ఇలా అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలియజేశారు. తొలుత ఎంయల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని పామూరు రోడ్డు జంక్షన్ నుంచి ర్యాలీ మొదలు కాగా, ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సహ పలువురు నేతలు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత జెఎసి ప్రజాసంఘాల నేతలు కలిసి ఎమ్మెల్యే నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంఎల్ఎ ఆధ్వర్యంలో మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ వైసిపి చేసిన పనికి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. చంద్రబాబు నాయుడు గారి సహకారంతో కందుకూరు నియోజకవర్గంలో ఈ ఏడాదిన్నర కాలంలో కోట్లాది రూపాయలతో అభివద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఇంకా బిజెపి నేత మురళి, జనసేన నేత శిగా తిరుపాలు, లాయర్ బెజవాడ క్రిష్ణయ్య, జేఏసీ నేత బి వెంకటేశ్వర్లు, ఉద్యోగుల తరపున ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు. ప్రకాశం జిల్లా మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్టారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు ఉన్నారు.

కందుకూరులో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పలుచోట్ల అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు : వికలాంగులకు భవిత కేంద్రాల్లో బంగారు భవిష్యత్ లభిస్తుందని ఎంఇఒ ఎం నాగకుమార శర్మ అన్నారు. బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని స్థానిక అభ్యుదయ పాఠశాలలోని భవిత కేంద్రంలో ఐఇఆర్‌పి కూనం ఉదయ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఇఒ శర్మ మాట్లాడారు. విభిన్న ప్రతిభావంతులను ప్రతి ఒక్కరూ ప్రేమతో అక్కున చేర్చుకోవాలని సూచించారు. సభాధ్యక్షులు,హెచ్‌ఎం దివి కోటేశ్వరరావు,. ఐఇఆర్‌పిఉదయలక్ష్మీ మాట్లాడారు. అనంతరం విభిన్న ప్రతి భావంతులకు నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబరచిన వారికి ప్రోత్సాహక బహుమతులను ఎంఈఓ శర్మ చేతుల మీదుగా అందజేశారు. పాఠశాల చైర్మన్ శ్రావణి, ఉపాధ్యాయులు మెర్సీ ఫ్లోరెన్స్, బ్రహ్మయ్య, ఆరిఫ్, నాగకుమారి ఉన్నారు.జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. సేవా సమితి అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడారు.

లింగసముద్రంలో..

ప్రజాశక్తి - లింగసముద్రం : ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని లింగసముద్రంలోని భవిత కేంద్రంలో ఐఆర్టీలు సుప్రియ, శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా లింగసముద్రం ఎంఇఒలు కనపర్తి మాల్యాద్రి, ఎంవి శివకుమార్ పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు సుధాకర్ రావు ఉన్నారు.

సాంకేతికతను అనుసంధానిస్తే

వ్యవసాయ రంగంలో దిగుబడులు

ప్రజాశక్తి-కందుకూరు : పాతతరం వ్యవసాయ విధానాలను పాటిస్తూనే, కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందవచ్చని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారు రైతులకు సూచించారు. రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మండలంలోని కొండముడుసుపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ప్రభుత్వం వారికోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అనంతరం రైతు సేవా కేంద్ర వద్ద జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లా డుతూ అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ ఒకటిన్నర ఏడాదిరి కాలంలో రెండుసార్లు అమలు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 6వేలకు, రాష్ట్ర ప్రభుత్వం మరో 14 వేలు కలిపి రైతులు ఖాతాలో జమ చేసిందన్నారు. కొండముడుసుపాలెం గ్రామంలో 563 మంది రైతులకు 38.35 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని చెప్పారు. అనంతరం అధికారులతో రైతులకు సరిపడా ఎరువులు ఉంచుకోవాలని సూచించారు. వెటర్నరీ డిడిఏ సుధాకర్ రాజు, ఏడిఏ చంద్రమౌళి, అగ్రికల్చర్ ఏడి కేవీ శేషారెడ్డి, కందుకూరు మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ రహీం, హార్టికల్చర్ ఏవో జ్యోతి, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్టారెడ్డి, గ్రామ సర్పంచ్ తుమ్మ కోటేశ్వరమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆలా రంగారావు, పార్టీ నాయకులు పొడపాటి మహేష్ గొంది నర్సింగరావు, మాదాల రవికుమార్, సోమినేని కొండలరావు ఉన్నారు.

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలో కరేడు రైతు సేవా కేంద్రంలో రైతున్నా మీ కోసం ప్రజా వేదిక లైవ్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. విజయ కుమార్ పాల్గొన్నారు. రైతున్నా మీ కోసం యొక్క5 ముఖ్యఉదేశ్యాలు గురించి వివరించారు. వ్యవసాయ శాఖ ,వ్యవసాయ అనుబంధ శాఖలు వారు పాల్గొన్నారు.

నీట మునిగిన ఆరోగ్యకేంద్రం

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని యల్లాయపాళెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎడతెరిపిలేని కుండపోత వర్షాలకు నీట మునిగింది. దాంతో హాస్పిటల్ కు వెళ్లే రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. హాస్పిటల్‌కు నిధులు వస్తున్నప్పటికీ హాస్పిటల్‌ను అభివృద్ధి చేయడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం గ్రామంలోని అధికారులు పార్టీ నాయకులు హాస్పిటల్ దుస్థితిని గమనించటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎలక్షన్ అప్పుడు ఊక దంపుడు హామీలు ఇస్తూ ఓట్లు వేయించుకొని ప్రజల అవసరాలను ఇబ్బందులను అభివృద్ధిని గాలికి వదిలేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా కోవూరు ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పందించి యల్లాయపాళెం హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

13న మెగా లోక్ అదాలత్

ప్రజాశక్తి-కావలి : జిల్లా జడ్జి ఆదేశాల మేరకు కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ (లోక్ అదాలత్) చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎ.గీతావాణి ఆధ్వర్యంలో 12న జాతీయ మెగా లోక్‌అదాలత్ జరుగుతుందని చైర్మన్ తెలిపారు. కాబట్టి కావలి కోర్టు పరిధిలోని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు. కోర్టుకు రాని కేసులు, కోర్టు పెండింగ్ కేసులు ఖర్చు, కాలయాపన లేని, అప్పీలు లేని, అంతిమ తీర్పు ఈ లోక్ అదాలత్‌లో ఇస్తామని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, రాజీ పడదగని క్రిమినల్ కేసులు కోర్టు (కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బిట్రగుంట, పోలీసు స్టేషన్ల) పరిధిలోని రాజీ పడదగని క్రిమినల్ కేసులను రాజీచేసుకోవచ్చని తెలిపారు. కక్షిదారులు సత్వర న్యాయం కోసం ఈ లోక్‌అదాలత్ సేవలను వినియోగించుకోవాల్సిందిగా ఆమె కోర్టు పరిధిలోని ప్రజలందరినీ కోరారు.

నేడు మంత్రి ఆనం పర్యటన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గురువారం ఆత్మకూరులో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు ఆత్మకూరు పట్టణంలోని నూతన డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం పట్టణంలో స్వంత స్థలం కలిగి శాశ్వత నివాస గృహాల కోసం దరఖాస్తు చేసిన 251 కుటుంబాలకు ప్రతి ఇంటికి రూ.2.50 లక్షల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పిఎంఎవై పథకం ద్వారా మంజూరైన ఉత్తర్వులను సంబంధిత లబ్ధిదారులకు అందచేస్తారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ డిపార్ట్మెంట్ సౌజన్యంతో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహాయ సహకారాలతో డిసెంబర్ ఒకటి ఎయిడ్స్ డేను పురస్కరించుకొని తాళ్లపాలెంలోని రూరల్ హెల్త్ సెంటర్‌లో ఉన్న ఆర్ఫెన్స్‌కు వితరణ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తెలిపారు. తాళ్లపాలెంలో ఉన్న రూరల్ హెల్త్ సెంటర్‌లో ఉన్న అనాథ బాలబాలికలకు, ఎయిడ్స్ పేషెంట్లకు వితరణగా బియ్యం, కందిపప్పు, చింతపండు, కాస్మోటిక్స్, పండ్లు, బిస్కెట్లు, ప్లేటు గ్లాసులు తదితరులు వారికి అందజేసినట్లు తెలిపారు. ముంగమూరు కూడలిలోని భవాని ఎడ్యుకేషన్ సొసైటీ ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో ఉన్న అనాథలకు కూడా పండ్లు, బిస్కెట్స్ తదితర ఐటమ్స్‌ను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎఒ ఆర్ వి రమణారెడ్డి, ఈఈఈ హెచ్ ఓ డి డాక్టర్ వి.రవీంద్రారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్ కుమార్, ఈఈఈ డిపార్ట్మెంట్ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సైన్స్‌ఫెస్టివల్‌కు సుధాకర్ ఎంపిక

ప్రజాశక్తి-బిట్రగుంట : పంజాబ్, హర్యానాల ఉమ్మడి రాజధాని ఛండీఘర్‌లో ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో చెన్నారాయునిపాలెం ఉన్నత పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు ఎ.వి .సుధాకర్ మూడు విభాగాలలో ఎంపికయ్యారు. సామాన్య ప్రజలకు శాస్త్ర విజ్ఞానాన్ని దగ్గర చేర్చే ఉద్దేశంతో భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ, భారతీయ భూ విజ్ఞాన మంత్రిత్వశాఖ, సిఎస్ఐఆర్ సంయుక్తంగా 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు దేశవిదేశాల్లోని ప్రముఖ మేటి శాస్త్రవేత్తలు, నోబుల్ శాస్త్రవేత్తలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ సందర్భంగా సుధాకర్‌ను జెసి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం, డిఇఒ డాక్టర్ ఆర్.బాలాజీ రావు, కావలి డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ హరిప్రసాద్, బోగోలు ఎంఇఒ నర్సింహారావు, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి జి సుధీర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.శ్రీనివాసులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సుధాకర్‌ను అభినందించారు.

సమస్యను పరిష్కరించిన కమిషనర్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని బిఎస్ఆర్ సెంటర్ ఆటోనగర్ ప్రాంతం లో దిత్వా తుపానుకు కురిసిన వర్షానికి నిలిచిన వర్షపు నీటిని మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ పరిశీలించి సమస్యను పరిష్కరించారు. ఆ ప్రాంతం లో నీరు ప్రవహించే కాలువ చెత్తా చెదారం అడ్డుపడి రోడ్డుపైకి వర్షపు నీరు ప్రవహిస్తుడడంతో జెసిబితో కాలువపై ఉన్న రాళ్లను తొలగించి కార్మికులతో కాలువలో నీటిని బయటకు వచ్చేలా చేశారు. ఆ ప్రాంతాన్ని పూర్తిగా పరిశీలించి కాలువలో నీరు వెళ్లేందుకు అడ్డంకులు ఉన్నాయని, వీటిని తొలగించేందుకు చర్యలు చేపడుతామన్నారు.పూర్తిగా తొలగించే వరకు పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.

జాతీయ రహదారుల భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట : దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ప్రమాదాలను తగ్గించేందుకు చేపడుతున్న భద్రతా చర్యలు, అడ్వాన్స్డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ అమలు, బ్లాక్ స్పాట్ల తక్షణ సరిదిద్దుబాటు, నేషనల్ రోడ్ సేఫ్టీ బోర్డు ఏర్పాటుపై రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు బుధవారం రాజ్యసభలో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్‌జైరాం గడ్కరీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా అన్నిజాతీయ రహదారులపై డిజైన్ దశ నుంచే, నిర్మాణ దశ, ప్రారంభానికి ముందు, ఇప్పటికే వినియోగంలో ఉన్న రహదారులపై కూడా క్రమం తప్పకుండా భద్రతా ఆడిట్ నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

ప్రజాశక్తి - ఉదయగిరి : రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న విఆర్ఒ, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను విఆర్ఎలతో భర్తీ చేయాలని కోరుతూ చేసే కలెక్టరేట్ వద్ద చేసే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ తమ సమస్యలను జిల్లా దృష్టికి తీసుకు వెళ్లేలా డిప్యూటీ తహశీల్దార్‌కు షేక్ షాజియాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు దుగ్గయ్య విఆర్ఎలతో డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా కమిటీ పిలుపుమేరకు చేపట్టే కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న ఈ పోస్టులలో ఎన్నో యేళ్లుగా ప్రమోషన్ వస్తుందని ఆశతో విఆర్ఎలు అటెండర్ నైట్ వాచ్‌మెన్ డ్యూటీలు చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న విఆర్ఒ, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను విఆర్ఎలతో పూర్తిగా భర్తీ చేయాలన్నారు. అప్పటిదాకా ప్రభుత్వం ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వరాదన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులపై సానుభూతితో వ్యవహరించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 5వ తేదీ శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విఆర్ఎ సంఘం నాయకులు ఫరీద్, విఆర్ఎలు పాల్గొన్నారు.

పలుచోట్ల 'రైతన్నా.. మీకోసం'

ప్రజాశక్తి-జలదంకి : ఇదిరెడ్డి ప్రభుత్వం.. రైతన్నల ప్రభుత్వం.. అని ఉదయగిరి ఎంఎల్ఏ కాకర్ల సురేష్ కూటమి ప్రభుత్వం ఉద్దేశించి స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రమైన జలదంకిలోని రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఏ కాకర్ల మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలూ రైతుల కోసం కేటాయించిన నిధులు ఏమీ లేవన్నారు. నియోజకవర్గంలో పలు చెరువుల లీకేజీ అవుతున్నాయని, నియోజక వర్గంలోని కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాలను మినహా మిగిలిన 5 మండలాలు వర్షాధారంతో పంటలు పండించుకునే పరిస్థితి అన్నారు. గండిపాలెం ప్రాజెక్టు కింద వేలాది ఎకరాలు ఉన్నా కూడా ఒక్కకాలువ గత ప్రభుత్వం మరమ్మతులకు నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వంలోనే రైతన్నలకు ఆసరా అన్నారు. కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుండ మధుమోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కరియావుల అప్పల నాయుడు, మండల కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు చేవూరు జనార్దన్ రెడ్డి, ఎడి శేషగిరి, మండల వ్యవసాయ అధికారిణి ఎం.శ్రీవాణి, సిబిఆర్ చైర్మన్ పూనూరు భాస్కర్ రెడ్డి, నాయకులు తహశీల్దార్ సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధి లోని శకునాలపల్లి రైతుసేవా కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమంను మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి వినయ్ జిల్లా వనరుల కేంద్రం, నెల్లూరు వ్యవసాయాధికారి రామమోహన్, మేకపాటి వ్యవసాయ కళాశాల మాలిని, సందీప్, ఫైనల్ సంవత్సరం విద్యార్థులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పశుసంవర్ధక శాఖ వ్యవసాయ శాఖ సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని వ్యవసాయ సహకార సంఘంలో వ్యవసాయ అనుబంధ శాఖల వర్క్ షాప్‌ను మండలంలోని రైతులతో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం నుంచి దేవసేన ఎ.డి.ఎ. పాల్గొని రైతులకు పంటల మార్పిడి, డిమాండ్ ఆధారిత పంటల సాగు, నీటి వినియోగం, పంట సాగులో పెట్టుబడి ఖర్చులు తగ్గించుకునే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి బి.శైలజ, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు చిలకపాటి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు యన్నాబత్తిన.వెంకటేశ్వర్లు, వెంకారెడ్డి కావలి ఎఎంసి డైరెక్టర్ లేళ్లపల్లి సుధీర్ బాబు, మాకా, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలం అనంతసాగరం-1 రైతుసేవా కేంద్రంలో ఆత్మ వారి సౌజన్యంతో మండల వ్యవసాయ అధికారిణి శైలజాకుమారి ఆధ్వర్యంలో 'రైతన్నా మీకోసం' సుస్థిర, సమగ్ర వ్యవసాయ ప్రణాళిక - రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ ట్రైనీ శ్రీ వీరనారాయణ మాట్లాడుతూ పంటల మార్పిడి, పిఎండిఎస్ సాగు విధానం, ప్రకృతి వ్యవసాయంలో పండించే పంటలకు సర్టిఫికేషన్ ఉన్న రైతులకు ఎంఎస్‌పికి అదనంగా 10 శాతం రేటు కల్పిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సుజాతమ్మ, నీటిసంఘాల అధ్యక్షుడు సుబ్బారెడ్డి, వల్లూరు రాజేష్, వ్యవసాయ విస్తరణ అధికారిణి కృష్ణవేణి, వివిఎ పెంచలయ్య, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాలెం రైతుసేవా కేంద్రం పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆత్మకూరు ఆవరణంలో రైతన్నా నీకోసం కార్యక్రమంలో భాగంగా సమగ్ర వ్యవసాయ ప్రణాళిక కోసం రైతులతో మండల స్థాయి వ్యవసాయ, అనుబంధ శాఖల వర్క్ షాప్, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.శారద పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆత్మ డిపిడి ఐ.మురళి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిరణ్‌కుమార్ రెడ్డి, ఆత్మకూరు ఉద్యాన అధికారి కె.రాజశేఖర్, పశుసంవర్ధక శాఖ ఎడి వెంకటేశ్వర రెడ్డి, మండల వ్యవసాయ కె.కిషోర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ వాహనాల్లో తనిఖీ

వాహనాల్లో తనిఖీలు చేస్తున్న ఎంవిఐ రాములు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

స్కూల్ వాహనాలను ఎప్పటికప్పుడు వాహనాలను డ్రైవర్లు తనిఖీ చేసుకోవాలని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని మండలాలలో ఉన్న ప్రయివేట్ స్కూల్ వాహనాలను తనిఖీ చేశారు. అలాగే ఆత్మకూరు పట్టణంలోని ఎఎస్ఆర్ డిగ్రీ కళాశాల వాహనాలను తనిఖీ చేశారు. వాహన ఫిట్నెస్ డ్రైవర్ల లైసెన్సులు వాహన అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్కూల్ వాహనాలను నడుపుతున్న డ్రైవర్ల లైసెన్సులను వారి వృత్తి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. వాహన స్థితిని వాహనాలను తనిఖీ నిర్వహించి బస్సులోని ఇంజన్ ఎమర్జెన్సీ డోర్ ఇతర సదుపాయాలను పరిశీలించారు. అనంతరం స్కూల్ వాహనాల పట్ల ప్రభుత్వం నిర్దేశించిన పలు నియమాలను డ్రైవర్, యాజమాన్యాల వివరించి తగు సూచనలు చేశారు. వాడిన వాడకపోయినా ప్రతిరోజు ఎమర్జెన్సీ డోర్లు ఓపెన్ చేస్తూ ఉండాలని అలాగే స్కూల్ వాహనాలు ఎక్కుతున్న విద్యార్థులకు వాహన స్థితిని అవగాహన కల్పించాలని గ్రామాల నుండి తమ బిడ్డల విద్యా భవిష్యత్తు కోసం వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ బిడ్డలను కళాశాలకు పంపుతున్న దష్ట్యా విద్యార్థులను అతి జాగ్రత్తగా వారి గమ్య స్థానాలకు చేర్చాలని డ్రైవర్లకు సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం తన పరిధిలోని పలు స్కూల్స్, కళాశాలల విద్యార్థులను తరలించే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగు సూచనలు చేస్తున్నామని మరో రెండు రోజులలో వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ సందర్భంగా విజయవాడ నుండి ప్రత్యేక బందం అన్ని స్కూల్ వాహనాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించి వాటి స్థితిని పరిశీలిస్తారని అటువంటి సమయంలో ఏవైనా పొరపాట్లు ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులకు వాహనంలో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వాహనం నడుపుతున్న డ్రైవర్ను గమనించాలని ఏవైనా ఇబ్బందికరమైన పరిస్థితి తలెత్తినప్పుడు వాహనాన్ని నిలిపివేసి తల్లిదండ్రులకు, స్కూలు యాజమాన్యానికి, పోలీసులకు సమాచారంఇవ్వాలని సూచించారు.

గంజాయి నిందితుడు అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రీధర్

ప్రజాశక్తి - కావలి

గంజాయిమాఫియా నిందితుడైన కావలి పట్టణానికి చెందిన దేవరకొండ సుధీర్ బాబు అనే పాత నేరస్తుడిని మంగళవారం కావలిలో కావలి టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు కావలి డి.ఎస్.పి. పి.శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ల బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కావలి డిఎస్‌పి మాట్లాడారు. నెల్లూరు జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు కావలి డి.ఎస్.పి. శ్రీధర్ ఆధ్వర్యంలో కావలి టూ టౌన్ సిఐ గిరిబాబు, వారి సిబ్బందితో దేవరకొండ సుధీర్ బాబుపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో దేవరకొండ సుధీర్ వద్ద నుంచి రూ.6 లక్షల 24 వేలు విలువ చేసే గంజాయి, వెండి, బంగారు రంగు కలిగిన రోల్డ్ గోల్డ్ బంగారు, హార్డ్ డిస్కులు, బేడీలు, క్యాష్ కౌంటింగ్ మిషన్, కాళీ బ్రీఫ్ కేసులు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిపై గతంలో 40 కేసులు ఉన్నట్లు ఒక్క కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే 28 కేసులు ఉన్నట్లు తెలియజేశారు. నిందితుడు ఒరిస్సా – ఆంధ్ర సరిహద్దులలో గంజాయి తక్కువ రేటుకు కొనుగోలు చేసి అమ్ముతున్నారన్నారు. కార్యక్రమంలో టుటౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గోపన్నపాళెంలో పారిశుద్ధ్య పనులు

- ప్రజా మన్ననలు పొందుతున్న సర్పంచ్ వెంకా రెడ్డి

ప్రజాశక్తి-జలదంకి

పనులు చేయిస్తున్న సర్పంచ్ వెంకారెడ్డి

ఇటీవల కురిసిన వర్షాలకు నిలిచిన మురుగు నీరు తొలగించేందుకు మండలంలోని గోపన్న పాళెంలో బుధవారం పారిశుధ్య పనులు చేపట్టారు. సర్పంచ్ గండు వెంకారెడ్డి సమస్యలపై వెంటనే స్పందించి స్వచ్ఛత అందించడంతో ప్రజా మనలను పొందుతున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారిపై పేరుకుపోయిన మురుగును, డ్రెయినేజీ కాలువల ద్వారా నీటిని తొలగించేందుకు బుధవారం జెసిబితో సర్పంచ్ దగ్గరుండి కాలువలు ఏర్పాటు చేయించారు. ముందస్తు జాగ్రత్తగా గ్రామంలో పారిశుధ్యం పనులు చేయిస్తున్నారు. దిత్వా తుపాను ప్రభావం వల్ల గత మూడు రోజుల నుండి మండలంలో చెదురు మదురు వర్షంలు కురుస్తున్నాయి. గత పంచాయతీ పాలకులు ప్రణాళికాబద్ధంగా మురికి కాలువలను ఏర్పాటు చేయలేదు. ఇది కొద్దిపాటి వర్షాలకి వీధులు చిన్నపాటి గుంటలను తలపిస్తున్నాయి. మొత్తం వీధులన్నీ మురికిగుంటల్లా తయారయ్యాయి. వీధుల్లోని మురుగు నీరంతా తీవ్ర దుర్వాసన వెదజల్లుతుంది. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నిల్వ వల్ల దోమలు కూడా అధికమయ్యాయి. ఈ మార్గంలో ఏదైనా వాహనాలు వెళ్లినప్పుడు మురుగు నీరు అంతా ఇళ్లల్లోకి చిమ్ముతుంది. వీధులవెంట ప్రయాణించే వారిపై పడుతుంది. మురుగు వల్ల పాచి పట్టడంతో బైకులు జారి పడుతున్నాయి. దాంతో వాహనదారులు గాయాల పాలవుతున్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంకారెడ్డి వెంటనే యుద్ధప్రాతిపదికన మురుగు తొలగించేందుకు ఉపక్రమించారు. దగ్గరుండి జెసిబి ద్వారా పనులు చేస్తున్నడంతో గ్రామస్తులు ఆయన్ని అభినందించారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వడ్డెపాలెం పాఠశాలను బుధవారం మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయికి తగ్గట్టుగా ఉన్నవని ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లును ఉపాధ్యాయిని లక్ష్మీకాంతమ్మను అభినందించారు. అనంతరం విద్యాశాఖ అధికారి స్వయంగా విద్యార్థులకు తక్కువ సమయంలో సులువుగా గణిత విషయ సమస్యలు ఏ విధంగా సాధించాలనే విషయంపై నల్లబల్లపై విద్యార్థులకు బోధించారు. ఎఫ్ఎల్ఎన్ సర్వేను పరిశీలిస్తూ త్వరితగతిన సమర్థవంతంగా ఎటువంటి లోపాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలని ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను పరిశీలిస్తూ సంతృప్తి చెంది నిర్వాహకులను అభినందించి పాఠశాలలో కిటికీలు మైనర్ రిపేర్ ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ నిర్మాణాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యే విధంగా చూస్తానని ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లుకు తెలిపారు. పాఠశాల అన్నిరికార్డులను పరిశీలిస్తూ రికార్డులు చాలాచక్కగా ఉన్నవని ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లును అభినందించారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎంఇఒ శ్రీనివాసులు

జనవరి 4న టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీన పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నామని ఆ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలియజేశారు. గత కొంతకాలంగా కొంతకాలంగా ఉదయగిరి నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ ప్రతిభ పాటవ పరీక్ష టాలెంట్ టెస్ట్ ఎపి యుటిఎఫ్ సంఘం నిర్వహిస్తుందన్నారు. ఈ పరీక్షలలో వంద మార్కులకు మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయని నియోజకవర్గ స్థాయిలో టాప్ టెన్ బహుమతులతో పాటు పాఠశాలస్థాయి ప్రథమ బహుమతి ఉంటుందని ఒక పాఠశాల నుండి పదిమంది మాత్రమే అర్హులని, అందరికీ భోజన వసతి ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షలు వింజమూరులోని జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతాయని ఆసక్తి గల విద్యార్థులు ఈ యుటిఎఫ్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని ప్రతిభను పరీక్షించుకొని బహుమతులను అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జి.చెంచులబాబు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆరు వెంకటేశ్వర్ రెడ్డి, మంచిర్యాల వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు నామినేషన్లు స్వీకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎపి ఎన్‌జిఒస్ అసోసియేషన్ ఆత్మకూరు తాలూకా యూనిట్ ఎన్నికల ప్రక్రియ స్థానిక ఆత్మకూరు పిడబ్ల్యుడి కాంపౌండ్ ప్రాంగణంలో సోమశిల ప్రాజెక్ట్ డివిజన్ కార్యాలయంలో 4వ తేదీ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతాయని ఆత్మకూరు తాలూకా ఎన్నికల అధికారి, జిల్లా జాయింట్ సెక్రటరీ ఎ.వి.కృష్ణకుమార్ ప్రకటనలో తెలిపారు. అందుకు సంభందించి నవంబర్ 25వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం తాలూకా యూనిట్ ఎన్నికలు జరుగుతాయని, అందుకు గానూ సహాయ ఎన్నికల అధికారిగా నెల్లూరు సిటీ అధ్యక్షులు సిహెచ్.రామకృష్ణారెడ్డిని అలాగే ఎన్నికల పర్యవేక్షణకు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.పెంచలయ్య లను జిల్లా అధ్యక్షులు నియమించారాని తెలియజేశారు. కావున ఆత్మకూరు తాలూకా పరిధిలోని ఉద్యోగులందరూ ఈ ఎన్నికలో పాల్గొని ఎన్నికలు విజయవంతం చేయాలని కోరారు.

సంక్షేమం దిశగా కూటమిప్రభుత్వం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

రాష్ట్రంలో ఏర్పడ్డ ఆర్థిక, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులను సూపర్ సిక్స్ పథకాల ద్వారా కూటమి ప్రభుత్వం సంక్షేమ దిశగా నడిపిస్తోందని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుధవారం ఇందుకూరుపేట మండలంలోని జగదేవీపేట గ్రామంలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆమె పాల్గొని రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ క్షేత్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుని నిలబెట్టడం కూటమి ప్రభుత్వ ప్రాథమిక ధ్యేయమని, పంటల ఇన్పుట్ సబ్సిడీ, నీటి సమస్య పరిష్కారం, మార్కెట్ భరోసా వంటి అంశాల్లో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని విధాల సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గ్రామాలు వ్యవసాయం రెండూ తిరిగి చైతన్యం పొందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా కోవూరును డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, ఎమ్.ఎస్.ఎం.ఇ. డైరెక్టర్ రావిళ్ళ వీరేంద్ర చౌదరి, జెడ్‌పి వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు ఏకోళ్ళు పవన్ రెడ్డి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ దేవిరెడ్డి రవీంద్రరెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి చెంచుకిషోర్ బాబు, తెలుగు యువత అధ్యక్షులు కదురు చంద్రారెడ్డి, శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ఆలయ చైర్మన్ గుండాల కృష్ణారెడ్డి, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గండవరపు అమర్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక విద్యావనరుల కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిడిఒ నాగేశ్వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థుల సైకాలజీని బట్టి చదువును అందించాలని, వికలాంగ పిల్లలను ప్రతిరోజు భవిత పాఠశాలకు పంపించాలన్నారు. అక్కడ ప్రతి బుధవారం ఫిజియోథెరపీ చేస్తారని, దాంతో విద్యార్థుల్లో కొంత మెరుగుదల కనిపిస్తుందన్నారు. వీరికి ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందన్నారు. తల్లిదండ్రులు వికలాంగ పిల్లలకు ఇంటి వద్ద కూడా సాధన చేయాలన్నారు. దివ్యాంగులు అద్భుతమైన శక్తికి, అసమానమైన దృఢత్వానికి, సృజనాత్మకతకు నిదర్శనంగా నిలుస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంఇఒలు తిరుపతయ్య, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు రాజేంద్రకుమార్, ఫిజియోథెరపీస్ట్ షఫీ, ఐఆర్‌టి రషీద్, భవిత ఉపాధ్యాయిని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : దళితవాడలోని ఎంపిపి పాఠశాల భవిత సెంటర్‌లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులను ప్రేమతో చూసుకోవాలని వాళ్ల అవకాశాలను బట్టి ఉన్నత శిఖరాలను చేరుకోగలరని వివరించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ముఖ్య అతిథిగా పాల్గొన్న కలీం మాట్లాడుతూ దివ్య ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారి గురించి భవిత సెంటర్ గురించి వివరించారు. అనంతరం ఆటలో గెలుపొందిన వికలాంగ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్.షబ్బీర్, ఉపాధ్యాయుని రజియా, సుభాషిణి, షేక్ జయమ్మ, హసీనా, రిటైర్డ్ టీచర్ కలీం, పాఠశాల చైర్మన్ అనూష, ఐఆర్‌పి బోసు, వికలాంగ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ఎస్‌సి కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని భవిత సెంటర్‌లో ప్రపంచ వికలాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ నేటి సమాజంలో వికలాంగులైన విద్యార్థులు అన్నిరంగాలలో కూడా తమ ప్రతిభను చాటుతున్నారని అలాగే ప్రభుత్వం కూడా వారికి అన్ని రంగాలలో వారికి తగిన ప్రోత్సాహకం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికలాంగులైన విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి స్థానిక మండల ఇఆర్‌పి డేగా నరసింహ వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులు ఖాజావలి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు ఎస్‌కె ఖాజావలీ, ఐఇఆర్‌పి డేగా నరసింహం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం ముసునూరు వికలాంగుల కాలనీలో బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఐ.సాయిప్రసాద్, ఎం.మాలకొండారెడ్డి హాజరై మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన వికలాంగులు వారి చట్టాలపట్ల అవగాహన పెంచుకొని, సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వికలాంగుల సంఘం కార్యదర్శి మండవ వెంకట్రావు, మహిళలు, దివ్యాంగులు పాల్గొన్నారు. వారికి పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమం కావలి మండల న్యాయ సేవాధికారిక చైర్మన్ ఎ. గీతావాణి ఆదేశాల మేరకు కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబరు, న్యాయవాది ఐ.సాయిప్రసాద్, లోక్ అదాలత్ మెంబరు యం.మాలకొండారెడ్డి నిర్వహించారు. అలాగే వికలాంగులు, పేదవారు, వృద్ధులు మండల న్యాయసేవాధికారిక సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని అక్కడ వున్న ప్రజలకు అవగాహన కల్పించారు.

In the Court of the Principal District Judge : Nellore

E.A.No. 604 / 2025

E.P.No. 482 / 2025

O.S.No. 50 / 2008

Poondla Satish Kumar Reddy - Petitioner / DHR/ Plaintiff

Vs

1. Magunta Gopal Reddy (Died)

2. Magunta Suneel Kumar Reddy

and 4 others - Respondents / JDRs/ Defendants

Notice

To,

R-5. Magunta Smitha,

W/o Late **Sreenivasulu Reddy,**

R-6. Magunta Srivarshita,

D/o Late **Sreenivasulu Reddy,** Being minor represented by her mother and natural guardian **Magunta Smitha** (5th JDR herein)

R5 & R6 are residing at Flat No.515, King Court Avenue, Magunta Layout, Nellore City.

పై నెంబరున పిటిషనర్/డిక్రీ హోల్డర్ 6వ రెస్పాండెంట్‌కి అడ్వకేట్‌ని కోర్టు గార్డియన్‌గా నియమించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో E.A.No.604/2025 ను దాఖలు చేసియున్నారు. సదరు E.A.లో మీకు నోటీసు నిమిత్తం **తే16-12-2025దికి** వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్.,

పిటిషనర్ / డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal District Judge : Nellore

E.P.No. 482 / 2025

O.S.No. 50 / 2008

Poondla Satish Kumar Reddy - DHR/ Plaintiff

Vs

1. Magunta Gopal Reddy (Died)

2. Magunta Suneel Kumar Reddy

and 4 others - JDRs/ Defendants

Notice

To,

JDR-3. Nagareddy Madhusmitha,

W/o **Syam Sundar Reddy,**

JDR-5. Magunta Smitha,

W/o Late **Sreenivasulu Reddy,**

JDR-6. Magunta Srivarshita,

D/o Late **Sreenivasulu Reddy,** Being minor represented by her mother and natural guardian **Magunta Smitha** (5th JDR herein)

JDRs- 3,5 & 6 are residing at Flat No.515, King Court Avenue, Magunta Layout, Nellore City.

పై నెంబరున డిక్రీ హోల్డర్ పై తెలిపిన కోర్టులో మీపై E.P. దాఖలు చేసియున్నారు. సదరు E.P.లో మీకు నోటీసు నిమిత్తం **తే16-12-2025దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్.,

డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.

O.S.No. 720 / 2024

Godavari Urban Multi State Credit Co-Operative Society Ltd., Nanded, Nellore Branch, Rep. by its Nellore **Branch Manager** - Plaintiff

Vs

1. Kota Ramadevi

and 2 others - Defendants

Notice

To,

D1. Kota Ramadevi,

S/o **Venkateswarrao,** residing at D.No. 27-3-927, Ram Nagar, AC Nagar Post Office, SH Peta, Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-12-2025దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆర్.ఎన్.సునీత

వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal District Judge : Nellore

I.A.No. 701 / 2025

A.S.No. /2025

Shaik Gayazuddin - Petitioner / Appellant

Vs

1. Gunji Venkaiah (Died)

and 5 others - Respondents / Respondents

Notice

To,

R4. Gunji Venkata Ravi Kumar,

S/o **G.Venkaiah,** Resident of 27/91, Revenue Colony, A.K.Nagar, Nellore, SPSR Nellore District.

R5. Ramya Jagannatha,

D/o **G. Venkaiah,** Resident of D.No.39, Sri Sai KRS Hospital, 7th Avenue Ashok Nagar, Chennai-83.

R6. Gunji Venkateswar Varaprasad,

S/o **Venkaiah,** Resident of D.No.403, Gayathri Apartment, Near Pochamma Temple, Gandhi Nagar, Musheerabad, Hyderabad.

పై నెంబరున పిటిషనరు/అప్పిలెంటు మీ మీద పై వారి కోర్టులో అప్పిల్ దాఖలు చేయుటలో ఆలస్యము జరిగినది. ఆలస్యమును మన్నించమని ఐ.ఎ.నెం.701/2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే17-12-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

డి. సురేష్ చైతన్య

పిటిషనర్ / అప్పిలెంట్ తరపు న్యాయవాది, గూడూరు.

రైతు సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

గ్రామీణ పిల్లల సాధికారత, రైతు సంక్షేమమే ధ్యేయమని, బేయర్ సంస్థ నిర్వాహకులు శిలీంద్రనాశిని మంగళవారం ప్రకటనలో తెలిపారు. విశ్వవ్యాప్త మైన గుర్తింపు కలిగిన సంస్థ తమదని తెలిపారు. తమ నూతన సామాజిక కార్యక్రమం నాటివో మేక్ దెమ్ షైన్ అని తెలిపారు. దేశంలోని రైతు కుటుంబాల్లోని పిల్లలకు అభ్యాసన మార్గాలను అందించాలనే ధ్యేయంతో, ఈ సామాజిక ప్రభావ కార్యక్రమం రూపు దిద్దుకుందని తెలిపారు. ప్రతి పిల్లవాడు ఎక్కడ జన్మించినా, తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగే అవకాశం పొందాలి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆసక్తిని రగిలించే, అనుభవాత్మక మైన చదువు ద్వారా గ్రామీణ యువతలో ఆత్మవిశ్వాసం కలుగుతుందని తెలిపారు. నాటివో నాణ్యమైన నమ్మకమైన, రాజీలేని పంట రక్షణను రైతులకు అందించడమే తమ ధ్యేయమన్నారు. వేల ఎకరాల్లో ధాన్యం అధిక దిగుబడి అందించేందుకు తమ సంస్థ చేయూత నిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బలమైన పునాదిని కలిగిన నాటివో, వరి రైతు సంక్షేమం ధ్యేయమని తెలిపారు.

అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-టిపిగూడూరు

ద్విత్వా తుపాను కారణంగా నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం మండల కార్యదర్శి చింతా రామసుబ్బయ్య డిమాండ్ చేశారు. బుధవారం అయన మండ లంలో పర్యటించి భారీ వర్షాలకు మునిగిపోయిన నార్లు, నారుమడు లు, దెబ్బతిన్న వరి పైర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రామసుబ్బయ్య నరుకూరులో మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా మండలంలో అనేక గ్రామాలలో "నారు"మడులు మునిగిపోయి నారులు కుళ్లి పోయాయన్నారు. తుపాను వస్తుందంటే ముందుగా రైతు కళ్లలోనే ఆందోళన,భయం కనిపిస్తుందని తెలిపారు. ఇటీవల విరుచుకుపడిన మొంథా తుపాను కూడా రైతులపైనే పగ తీర్చుకుందని రామసుబ్బయ్య ఆవేధన వ్యక్తం చేశారు. ఏపీలో తుపాను తీరం దాటే సమయంలో కురుస్తున్న భారీ వర్షాలకు అన్నదాతల పరిస్థితులు అగమ్యగొచరంగా మారాయన్నారు ఈ వర్షాలకు నిరుపేదలు, మరి ముఖ్యంగా రైతులు అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారులు వెంటనే మండలంలో పర్యటించి రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి మునిగిపోయిన నారుమడుల స్థానంలో మరల నారు పోసుకునే విధంగా ప్రభుత్వమే విత్తనాలు ఉచితంగా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమ ంలో రైతు సంఘం ప్రతినిధులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

పెద్ద కొండూరులో 'రైతన్న మీకోసం'

ప్రజాశక్తి-కలిగిరి

పెద్ద కొండూరు గ్రామంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం సుస్థిర, సమగ్ర వ్యవసాయ ప్రణాళిక భాగంగా రైతులు సమగ్ర అభివృద్ధి ఎలా సాధించాలో అని మండల వ్యవసాయ అధికారి షేక్ జహీర్ రైతులతో చర్చించారు. ఆయన అదేవిధంగా వెటర్నరీ డాక్టర్ కె లక్ష్మీప్రసాద్ వీళ్ల మాట్లాడుతూ పశువుల, పాడి పెంపకం ద్వారా రైతులు తమ ఆదాయాన్ని మెరుగుపరు చుకోవచ్చని తెలిపారు. కార్యక్రమ ంలో తెలుగు రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి బొల్లినేని రామారావు, గ్రామ సర్పంచ్ మొక్క సుజాత, ఎఇఒ చిరంజీవి, బి ఏ ఏ పెంచలరావు, రైతులు పాల్గొన్నారు.

పాజిటివ్ కేసులకు త్వరగా చికిత్సలు

ప్రజాశక్తి-నెల్లూరు

క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి పాజిటివ్ కేసులకు, హై రిస్క్ బాధితులను సకాలంలో చికిత్సలు అందజేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత ల్యాబ్ టెక్నిషియన్లకు సూచనలు చేశారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమావేశ మందిరంలో ల్యాబ్ టెక్నీషియన్ల నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం అడిషనల్ డిఎం. హెచ్ఓ ఎస్కె ఖాదర్‌వల్లి, జిల్లా మలేరియా అధికారి ఇ.హుస్సేనమ్మ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ ల్యాబ్ అసిస్టెంట్లకు వైద్య ఆరోగ్యశాఖ నిర్దేశించిన లక్ష్యాలు సాధించిన ప్రగతి పై సమీక్ష నిర్వహి ంచారు. అనంతరం ఆమె మాట్లా డుతూ ఈ మధ్య జరిగిన ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వేలో సేకరించిన రక్తపూతలను సక్రమమైన విధంగా స్టెయిన్ చేసి మైక్రోస్కోప్ లో పరీక్షను నిర్వహించి ఫలితాలను డిఎంఓ కార్యాల యానికి నిర్ణీత సమయంలో పంపిం చాలన్నారు. క్షయ అనుమానిత హై రిస్క్

మాట్లాడుతున్నజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత

ప్రజలను గుర్తించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించి పాజిటివ్ కేసులకుతగిన చికిత్స త్వరితగతినఅం దునట్లు చూడాలని తెలియజేశారు. ల్యాబ్ లో 60 రకాలరక్త పరీక్షలను సకాలంలో నిర్వహించి ఖచ్చితమైన ఫలితాలను అందజేయాలని తెలియజేశారు. జిల్లా మలేరియా అధికారిణి ఇ. హుసేనమ్మ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్లు అందరూ అన్ని రకాల రికార్డులను సక్రమంగా నిర్వహించి ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్స్ క్వాలిటీగా రక్తపూతులు సేకరించే విధముగా శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం సహాయ మలేరియా అధికారి వి. నాగార్జున రావు మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్లు వారాంతపు మాసాంతపు రిపోర్టులను సకాలంలో అందజేయా లన్నారు. వారానికి ఒకసారి ఏఎన్ఎం తీయవలసిన రక్త పూతల గురించి వైద్యాధికారికి తెలియజేసి నిర్ణీత లక్ష్యాలు సాధించా లన్నారు. అనంతరం ఏడిఎంహెచ్ఓ డాక్టరు.ఎస్కె. ఖాదరవలి మాట్లాడుతూ ఇంటెన్సిపై టీబీ ముక్త్ భారత్ గురించి తెలియజేశారు. క్షయ వ్యాధి లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమ ములో జిల్లా మలేరియా ఆఫీస్ సిబ్బంది, జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో కాకాణి పర్యటన

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

దిత్వ తుఫాను ప్రభావంతో నెల్లూరు జిల్లాలో మూడు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల మునకకు గురైన లోతట్టు ప్రాంతాల ప్రజలను బుధవారం మాజీమంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. నీట మునిగిన కాలనీలలో కాకాని పర్యటించి, లోతట్టు ప్రాంత ప్రజలను వారి యొక్క కష్టసుఖా లను అడిగి తెలుసుకుని ఇళ్లల్లోకి నీరు చేరి భోజనాలు వండుకోలేని పరిస్థితిలో ఉన్న ప్రజలకు భోజన సదుపాయాలు కల్పించి స్వయంగా కాకాని భోజనాలు వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా కాకాని మాట్లాడుతూ వాతావరణ శాఖ ముందస్తు సూచనలు జారీ చేసినప్పటికీ అధికారులు కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తించడంతో భారీ వర్షాలతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని వారికి ముందస్తు జాగ్రత్తలు చేపట్టడంలో అధికార పార్టీ నాయకులు అధికారులు పూర్తిగా

వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న మాజీ మంత్రి కాకాణి

విఫలమయ్యారన్నారు. లోతట్టు కాలనీలో ఇళ్ల చుట్టూ నీరు చేరడంతో ప్రజలు ఎలా కే పరిమితమై బయటకు రాలేని పరిస్థితి ఏర్పడిందని చుట్టుపక్కల వరద నీరు చేరడంతో అంటువ్యాధులు వ్యాప్తి చెందటంతో పాటు విశ్వసర్పాలు ఇళ్లల్లోకి వస్తున్నాయని ప్రజలు భయాం దోళనకు గురవు తున్న అధికారులు పట్టించు కోవటం లేదని ఆయన విమర్శించారు. నెల్లూరు జిల్లా మంత్రులు ఉన్నారో లేరు తెలియక నేడు నెల్లూరు అనాథ జిల్లాగా తయారయింది అన్నారు. వరద నీటితో మునిగిపోయిన విజయ వాడ చెన్నై జాతీయ రహదారి నీ కాకాని పరిశీలించారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు మండల వెంకట శేషయ్య ఆధ్వర్యంలో వెంకటాచలం ఇందిరమ్మ కాలనీ జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన బోధన సదుపాయాలను కాకాని పరిశీలించి అవసరమైన ప్రతి చోటా భోజనాలు సిద్ధంగా ఉంచామని స్థానిక ప్రజలకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కాకానితో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటి గురువులు తల్లిదండ్రులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పిల్లలకు మొదటి గురువులు వారి తల్లిదండ్రులేనని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మండలం భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ వికలా ంగుల దినోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. స్పెషల్ టీచర్ రామచ ంద్రయ్య పర్య వేక్షణలో జరి గిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధు లుగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాం శాల కన్నా ముందు మొదటి గురువులు తల్లిదండ్రుల ని తెలిపారు. జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ను ఒక కార్యక్రమంగా మాత్రమే కాకుండా పిల్లల సామ ర్థ్యాలను గుర్తిం చుకునే అవకాశంగా ఉండాలని సూచిం చారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక పథకాలు, సహాయక పరికరాలు, సమగ్ర విద్య కార్యక్రమాలు ఈ పిల్ల ల భవిష్యత్తును ప్రకాశవంతం చేయడానికి ముఖ్య మైన సాధనాలుగా ఉపయోగ పడతాయన్నారు. మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల రెడ్డి, జయరాం నాయుడులు మాట్లాడుతూ వికలాంగుల పిల్లల పట్ల తల్లిదండ్రుల పాత్ర అమోఘమన్నారు. తల్లిదండ్రు లు ప్రభుత్వం నుండి వచ్చేటువంటి అవకా శాలను సద్వి నియోగం చేసుకోవాలని వారు సూచించారు. జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ వికలా ంగుల విద్యార్థులలో దాగివు న్న నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహిం చినట్లయితే స మాజంలో అందరితో సమా నంగా దేనినైనా సాధించగ లన న్నారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలను ని ర్వహించి బహుమతులను ప్ర దా నం చేశారు. కార్యక్రమంలో ప్రాథ మిక పాఠశాల ప్రధానో పాధ్యా యులు శ్రీనివాసులు రెడ్డి, ఐఇఆర్‌పిలు లావణ్య, షహ నాజ్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎఎన్ఎం సులోచనమ్మ మృతి బాధాకరం

ప్రజాశక్తి-నెల్లూరు

గుండె సంబంధిత సమస్యతో బాదపడుతున్న ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సర్వేపల్లి బిట్-5 సచివాలయ ఏఎన్ఎం బెల్లంకొండ సులోచనమ్మ చెన్నయ్‌లోని ఓ ప్రయివేట్ వైద్యశాలలో చికిత్సలు పొందుతూ ఆకస్మిక మృతి చెందడం ఎంతో బాధాకరమని ఏపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది మే నెలలో వారి

భర్త అనారోగ్య కారణాలతో మరణించడం , దాని నుండి కోలుకునే లోపే ఈ విధంగా సులోచనమ్మ మరణించడం బాధాక రమన్నారు. తల్లిదండ్రులను కోల్పోవడంతో వారి పిల్లలు ధ్ఖసాగరంలో మునిగిపోయా రన్నారు. విధి నిర్వహణలో గొప్పగా సేవలు అందిస్తూ తోటి ఉద్యోగులతో మంచిగా ఉండే స్వర్గీయ సులోచనమ్మ మరణం వైద్య ఉద్యోగులను తీవ్ర విస్మయానికి గురి చేసిందన్నారు. అటువంటి ఉద్యోగిని ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూన్నామన్నారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసినవి అన్ని సకాలంలో అందేటట్లు చూడాలని, తల్లి తండ్రిని కోల్పోయిన ఆ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం కల్పించాలని ఆయన జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ కమల్ కిరణ్,ఏపీ హంస గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై వెంకటేశ్వర్లు, జిల్లా ట్రెజరర్ శేషగిరి రావు, రూరల్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ బాలకష్ణ, పబ్లిసిటీ సెక్రెటరీ మార్క్, వైస్ ప్రెసిడెంట్ ఉషా తదితరులు పాల్గొన్నారు

కృష్ణపట్నం పోర్టులో కార్గో హ్యాండ్లింగ్.

ప్రజాశక్తి-ముత్తుకూరు

కృష్ణపట్నం పోర్ట్ లో బుధవారం రికార్డు స్థాయిలోయాంత్రిక బెర్త్ వద్ద ఒక్క రోజులో 1,32,800 మెట్రిక్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ చేయడం జరిగిందని ఏకేపీఎల్ సీఈఓ జగదీష్ పటేల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో గరిష్టంగా ఈ సంవత్సరం ఏప్రిల్ 20న 131966 మెట్రిక్ టన్నులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈసారి అంతకంటే ఎక్కువగా కార్గో హ్యాండిల్ చేసి రికార్డు నెలకొల్పినట్లు. ఈ సందర్భంగా బృందాన్ని అభినందిం చినారు. కార్గో హ్యాండ్లింగ్ ప్రక్రియలో యాంత్రిక బెర్తు లు ఎంతగానో దోహదపడ్డాయనిపేర్కొన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ఈ సంవత్సరం నవంబర్‌లో అత్యధిక నెలవారీ ఎరువుల సరుకును 0.43 ఎంఎంటిలను విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. వాణిజ్య వ్యాపార రంగంలో కృష్ణపట్నం పోర్టు ఎప్పుడు ముందంజలో ఉంటుందని తెలిపారు.

గిరిజనులకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అదానికృష్ణపట్నం పోర్టు అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుపాను కారణంగా ముత్తుకూరు మండలంలోని చలివేంద్ర గిరిజన కాలనీ ముత్తుకూరు ఎస్ టి కాలనీ, కృష్ణపట్నం గిరిజన కాలనీలో సుమారు 600 మందికి బుధవారం ఆహారాన్ని పంపిణీ చేశారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ ఆదేశాల మేరకు తుపాను కారణంగా గిరిజనులకు ఆహార అందించారు. అదాని కృష్ణపట్నం పోర్టు అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహారాన్ని అందించడం తో పలువురు హర్ష వ్యక్తం చేశారు.